RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 మంగళవారం03 డిసెంబర్2024 | Digital Edition



## లక్ష మందితో సీఎం యువ వికాసం సభ

మన సాక్షి గొంతుక డెస్క్ పెద్దపల్లిలో ఈనెల 4న లక్ష మందితో యువ వికాసం సీఎం సభను నిర్వహించనున్నామని, యాసంగి సీజన్‌లోనూ సన్న రకం ధాన్యానికి బోనస్ కొనసాగిస్తామని, రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం ఆయన రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవా ణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభాస్థలికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేక రులతో మాట్లాడుతూ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని, డిసెంబర్ 3న ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యిందన్నారు. సంవత్సర కాలంలో రైతులు, యువకులు, ఎస్సీ, ఎస్టీలు, అణగారిన వర్గాలు, మహిళల మేలు కొరకు ప్రభుత్వం పని చేసిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు తమ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పూర్తిగా నిర్ల క్ష్యం చేసిందని విమర్శించారు. 10 ఏళ్ల కాలంలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయలేదని, తాము పది నెలలో వేగంగా 50వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 4న జరిగే బహిరంగసభలో మరో 9వేల మందికి ఉద్యోగ నియామ క పత్రాలను సీఎం అందజేస్తారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేట్ రంగంలోనూ అనేక ఉద్యోగా లు కల్పిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో చివరగా 2011లో గ్రూపు 1 పరీక్ష జరిగిందని, పదేళ్ల గత ప్రభుత్వ కాలంలో గ్రూపు-1 నిర్వహించదేదన్నారు. తాము నిర్వహిస్తే ఆపేందుకు కోర్టులకు వెళ్లి, ధర్నాలు చేశారని అయినా నిర్వహించి తీరామని, 563 మంది గ్రూపు 1 అధికారులు రానున్నారని తెలిపారు. పది నెల ల్లో ఆకాశాన్ని భూమ్మీదకు తీసుకు రావాలని బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని, పదేళ్ల అనుభవాన్ని చె ప్పండి అంటే రోడ్డు మీదనే ఉంటున్నారని ఎద్దేవా చేశా రు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు హర్కా ర వేణుగోపాల్ రావు, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మన్ కుమార్, పెద్దపల్లి, రామగుండం, మానకొండూర్ ఎమ్మెల్యేలు చింతకుంట విజయరణ రమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, అంచనాల కమిటీ చైర్మన్ జనక్‌ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ప్రకాశ్ రావు, ఈర్ల స్వరూప, పార్టీ నాయకులు సారయ్య గౌడ్, చొప్పరి సదానందం, శశిబూషన్ కాచె, సూర సమ్మయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కోకా కోలా కంపెనీ ప్రారంభించిన సీఎం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ముఖ్యమంత్రి రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీ డిసెంబర్ 2న ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్ లోని ఫుడ్ పార్క్లో కూల్ డ్రింక్స్ తయారీ పరిశ్రమ స్థాపించారు.తిమ్మాపూర్ గజ్వేల్ అసెంబ్లీ నియోజవర్గం కిందకి వస్తుంది. హిందుస్థాన్ బెవరేజస్ సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి దాన్ని ప్రారంభించి.. కూల్ డ్రింక్ తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఐటీ శాఖ మంత్రి దుద్దళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మంత్రులు ఉన్నారు.ఫస్ట్ టైం గజ్వేల్ నియోజకవర్గాని సీఎంరేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోకవర్గం నుంచే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. కోకాకోలా ప్రాడెక్ట్ మ్యానిఫ్యాక్చర్ చేసే ఈ పరిశ్రమ వల్ల 400 మంది ఈ ప్లాంట్ ఉపాది లభించనుంది.సీఎం పర్యటనలో భాగంగా గజ్వేల్ స్థానిక కాంగ్రెస్ పార్టీ లీడర్ నర్సిరెడ్డిని ఫ్యాక్టరీలోకి పోలీసులు అనుమతించలేదు. దీంతో నర్సిరెడ్డి వెంట వచ్చిన కార్యకర్తలు ఆందోళన దిగి.. ఫ్యాక్టరీ గేటు ధ్వంసం చేశారు. కొద్దిసేపటి తర్వాత గొడవ సర్దుమనిగింది.



## 9నుంచి అసెంబ్లీ సమావేశాలు

మన సాక్షి గొంతుక డెస్క్ ఈ నెల 9 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. అయితే అదే రోజు సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్ర జా పాలన విజయోత్సవాల ముగింపు కార్యక్ర మం ఉండటంతో శాసనసభ సమావేశాలు అదే రోజు నుంచి ప్రారంభించాలా? వద్దా? అనే అంశంపై ఇంకా స్పష్టత లేదని అధికార వర్గాల సమాచారం.కాగా డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ఇదివరకే రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూత్రప్రాయంగా మీడియా కు వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన అసెంబ్లీ సమావేశం నిర్వహించడంతో సెంటిమెంట్‌గా ఈసారి కూడా అదే రోజు (డిసెంబర్ 9) అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోన్నట్టు సీఎంఓ వర్గాల సమాచారం.ఈ నెల రెండో వారం నుంచి ప్రారంభం కాబో యే అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో కీలక అంశాలపై చర్చ జరుగనున్నది. సంక్రాంతి పం డుగ తర్వాత రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ లోగా రై తు భరోసాపై విధి విధానాల ఖరారుపై అసెంబ్లీలో చర్చించి ఖరారు చేయనున్నది. అలాగే కులగణన సర్వే నవంబర్ 30 ముగియడంతో ఆ అంశంపై కూడా అసెంబ్లీలో చర్చించి బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది.

## సీఎం, డిప్యూటీ సీఎం భేటీ..



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్..ఆయనతో సుదీర్ఘంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం సీజ్ వ్యవహారం.. బియ్యం అక్రమ రవాణా సహా తాజా రాజకీయ పరిణామాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక.. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనతో పాటు కాకినాడ పర్యటనపై సమాలోచనలు చేసినట్టుగా తెలుస్తోంది.. సోషల్ మీడియా కేసుల వ్యవహారంతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై కూడా ఇద్దరు నేతల మధ్య సుదీర్ఘ సమాలోచనలు జరిగినట్టుగా చెబుతున్నారు.. ఇక, రేపటి కేబినెట్ సమావేశం సహా పలు ప్రధాన అంశాలపై కూడా చర్చ జరిగినట్టుగా చెబుతున్నారు.. కాగా, ఈ మధ్యే ఢిల్లీలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.. ఇక, ఆ తర్వాత.. కాకినాడలో పట్టుబడి రేషన్ బియ్యాన్ని ఆయన గ్రౌండ్‌లెవల్‌లోకి వెళ్లి పరిశీలించడం.. ఆ తర్వాత డిప్యూటీ సీఎంగా ఉన్న నన్నే అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.. దీనిపై కేంద్రానికి లేఖ రాస్తానని వ్యాఖ్యానించడం సంచలనంగా మారిన విషయం విదితమే.. అయితే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సమావేశంలో.. ఈ అన్నింటినిపై చర్చ సాగినట్టుగా తెలుస్తోంది..



## ఢిల్లీలో రైతులపాదయాత్ర

మన సాక్షి గొంతుక డెస్క్ రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మరోసారి రైతులు ఢిల్లీ బాట పట్టారు. పార్లమెంటును ముట్టడించేందుకు వేలాది మంది రైతులు అక్కడికి పాదయాత్ర చేయనున్నారు.ఇప్పటికే ఢిల్లీ సరిహద్దుల్లో ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరించింది. రైతుల పాదయాత్రతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారతీయ కిసాన్ పరిషత్ (%దీఖా%) నేత సుఖ్బీర్ ఖలీఫా మీడియాతో మాట్లాడారు. కొత్త వ్యవసాయ చట్టాల ప్రకారం.. న్యాయమైన పరిహారం, మెరుగైన ప్రయోజనాలను డిమాండ్ చేస్తూ రైతులు పాదయాత్ర చేపట్టనున్నారని పేర్కొన్నారు.అయితే ఢిల్లీలో రైతుల ఆందోళనలపై తమకు ముందస్తు సమాచారం అందినట్లు తూర్పు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో సమావేశాలు జరుగుతున్నందువల్ల రైతుల పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వలేమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిస్థితికి విఘాతం తలెత్తకుండా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూస్తామని చెప్పారు.డిసెంబర్ 6 నుంచి తమ సభ్యులు ఢిల్లీ వైపు పాదయాత్ర చేస్తారని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ సమితి ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పంధేర్ మార్చ్ తెలిపారు. కేరళ, ఉత్తరాఖండ్, తమిళనాడు రాష్ట్రాల రైతు సంఘాలు కూడా తమ అసెంబ్లీల వైపు పాదయాత్రలు చేసేందుకు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. తమ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తేల్చిచెబుతున్నారు.

మన సాక్షి గొంతుక

మంగళవారం03 డిసెంబర్2024

# దివ్యంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలి.

**న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.**

**ఫరూఖ్ నగర్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష**

**మద్దతు ప్రకటించిన సిఐటియు రాజు, జై స్వరాజ్ పార్టీ ఆంజనేయులు, టిడిపి మఠం శశిధర్,**



మన సాక్షి గొంతుక :డిసంబర్ 02, షాద్ నగర్:–రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు పటం శశిధర్ ,సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజు, శీను , జై స్వరాజ్ పార్టీ మార్ల ఆంజనేయులు మద్దతు ప్రకటించారు.అనంతరం ఆర్డీవో సరితకు వినత వినతిపత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని , ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6000 పెన్షన్ పెంపుకు కాలయాపన చేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011నుండి వికలాంగులకు 300 రూపాయలే పెన్షన్ ఇస్తుందాని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ 3000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులు ఉన్నారని, వారికి సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని,పెంచన్ 6000 పెంచాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, బ్యాక్ లగ్ పోస్టుల అవకాశాలు కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఉపపరికారాలు అందజేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ రంగాల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. అదనంగా, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని, వికలాంగుల విద్యా అభివృద్ధికి ప్రత్యేక విద్యా విధానం ఏర్పాటు చేయాలని, 2016 ఆర్పిడి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, షాద్ నగర్ డివిజన్ అద్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య,రమేష్, సుగనయ్య, బేబీ కాజు, ఆర్మియన్ శేహిన్, ఓసియా బేగం, సంతోష, సయతి, కుషుమ, మనీలా,మల్లేష్, శ్రీనాథ్, మసూద్, అంజయ్య కిష్టయ్య, అబ్దుల్ గఫీర్, యాదయ్య, శ్రీకాంత్, తదితరుల పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం వద్ద బీజేపీ నిరసన కార్యక్రమం

**"ఆరు గ్యారంటీలు - 60 పథకాలు" పేరిట ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్**




మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరోబీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. "ఆరు గ్యారంటీలు – 60 పథకాలు" పేరిట ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్క వేణుగోపాల్, బీజేపీ నేతలు ఆరోపించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ విఫలమైందని వారు పేర్కొన్నారు. విజయోత్సవాలు నిర్వహించడం ప్రజలను మరింత అవమానించడం మాత్రమే అని కూడా వారు ఆరోపించారు.బీజేపీ నేతలు ప్రభుత్వ వైఫల్యాలను వివరించి, ఆర్డీఓ కార్యాలయంలో అధికారులకు ఛార్జిషీట్ అందజేశారు. ప్రజా సంక్షేమం, హామీల అమలు, పథకాల ప్రామాణికత వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి, "మోసపోయిన ప్రజల తరఫున పోరాడుతామని" ప్రకటించింది.

# సంక్షేమ హాస్టల్ల సందర్శనకు వెళ్ళిన

## బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్న అధికారులు.....




మన సాక్షి గొంతుక/ డిసెంబర్ 2 :మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నడుస్తున్న మైనార్టీ, కస్తూర్బా సాంఘిక సంక్షేమ తదితర గురుకుల పాఠశాల కళాశాలాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ తో అనేక మంది విద్యార్థినీ విద్యార్థులు మరణించడం వరుసగా జరుగుతూ వస్తుంది, అందులో జరుగుతున్నది. అవినీతి అక్రమాలు, పిల్లల ఆత్మహత్యలు , వేధింపులు తదితర సౌకర్యాలు అంశాల గురించి తెలుసుకోవడానికి వెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు వెళ్లగా ఈరోజు ఆయా కళాశాలల యాజమాన్యం లోపలికి అనుమతించకుండా , వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండ గేట్లకు సిబ్బందితో తాళాలు వేయించి అడ్డుకోవడం ఎంతవరకు సబబు వారు ప్రశ్నించారు ప్రతినిధి బృందాన్ని లోపలికి అనుమతించకపోవడానికిగల కారణాలు, పిల్లలకు జరుగుతున్న అన్యాయం వారు జీవిస్తున్న విధానం, అభద్రతాభావం అరకొర సౌకర్యాలు భోజనాలు సౌకర్యాలు తదితర అంశాలు బయటికి వస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడి ఇట్లాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడని భావిస్తున్నాం , త్వరలో




వాస్తవాలు బయటకు వస్తే దానిపై తగిన కార్యాచరణతో టిఆర్ఎస్ పేద ప్రజలకు పేద బిడ్డలకు అండగా ఉండి పోరాడుతదని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకుష్ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ కల్వకొలను జనార్దన్ రాజు, బిఆర్ఎస్ నాయకులు ధరావత్ జై సింగ్, 13వ ,వార్డ్ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల విద్య కోసం "శంకరుడి" యజ్ఞం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు తమ వంతు బాసటగా నిలుస్తాం**

**- షాద్ నగర్ బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజ్**



మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో పేదల విద్యార్థుల కోసం యజ్ఞం చేపట్టిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన గొప్ప ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, ఆయన ప్రయత్నానికి తమవంతు సహకారం అందిస్తామని షాద్ నగర్ బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజ్ తెలిపారు.సోమవారం, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయల చెక్కును నాగరాజ్ ఎమ్మెల్యే శంకర్కు అందజేశారు. 8 కోట్ల రూపాయలతో నిర్మాణమవుతున్న ఈ కళాశాల భవనం పేద విద్యార్థుల కోసం శంకర్ చేపట్టిన అద్భుత ప్రయత్నమని, ఇది నియోజకవర్గ చరిత్రలోనే ఒక మైలురాయి అని నాగరాజ్ కొనియాడారు.నాగరాజ్ మాట్లాడుతూ, "డబ్బు అందరూ సంపాదిస్తారు కానీ, సమాజానికి సేవ చేయడంలో నిబద్ధతతో వ్యవహరించే వ్యక్తులు అరుదు. ఎమ్మెల్యే శంకర్ విద్య కోసం చేస్తున్న ఈ యజ్ఞం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. తన వంతు భక్తిగా 1 లక్ష రూపాయలు సమర్పిస్తున్నాను. ఈ గొప్ప కార్యక్రమానికి మరెందరు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉంది," అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాగరాజ్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మకర కమిటీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ యజ్ఞం విద్యారంగంలో గొప్ప మార్పులకు దోహదపడుతుందని అందరూ అభిప్రాయపడ్డారు.

# బస్సు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు గాయాలు...






మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి బస్సు ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.ఏఎస్ఐ సంగన్న, స్థానికులు కథనం మేరకు...నార్సింగి గ్రామానికి చెందిన అఖిల, విజయ అనే ఇద్దరు విద్యార్థులు రోజు సోమవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుండి బయలుదేరారు.గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బస్సు ఎక్కేందుకు వేచి ఉండగా బొద్మట్ పల్లి నుండి మెదక్ వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు వీరిని ఢీ కొట్టింది.దీంతో అఖిలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి.విజయకు సైతం తీవ్ర గాయాలయ్యాయి.అక్కడే ఉన్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వెంటనే 108లో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ప్రమాదానికి కారణమైన బస్సును ఠాణాకు తరలించారు.బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# లింగాల దివ్య ను సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం...

**దివ్య ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి...**

**మంగళ పెల్లి హుస్సేన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు...**



మన సాక్షి గొంతుక/ డిసెంబర్ 2 :తొర్రూర్ మండల పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన లింగాల శంకర్, రేణుక, దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణత సాధించింది 2024లో ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ సంధ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి...



మన సాక్షి గొంతుక/ తోరూర్ డిసెంబర్ 2 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూరులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా డిసెంబర్7న జరుగు ఆటోల బంద్ పోస్టర్లు విడుదల చేశారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోతూ ఫైనాన్స్ కట్టలేక దివాలా తీసిన ఆటో డ్రైవర్స్ 12000 సహాయం చేస్తానన్న హామీ అమలు చేయాలని అన్నారు. మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో చదువుకున్న నిరుద్యోగ యువకులు బ్రతుకుతెరువు కోసం ఆటో డ్రైవర్లుగా మారి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. వీరిలో అత్యధిక మంది దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పేద ప్రజలేనని వారిని ఆదుకోకపోతే ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఆటో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఇండ్ల మంజూరు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవి చట్ట సవరణ మోటార్ రంగానికి గొడ్డలి పెట్టులా మారిందని దానిని పూర్తిగా ఉపసంహరించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక ఆటో సంఘాలు జేఏసీగా ఏర్పడి డిసెంబర్ 7 తారీఖున జరప తలపెట్టిన ఆటోల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్ ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్, యాకూబ్ నాయక్ దినేష్ యాకయ్య ప్రభు సుధాకర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసంనిధులు మంజూరు చేయాలని

# సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి...





మన సాక్షి గొంతుక/ తొర్రూర్ డిసెంబర్ 2 : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టిన కెనాల్ కాలువలు, ఆయా గ్రామాల రోడ్ల మరమ్మతులు, మార్కెట్ల అభివృద్ధికి గాను, పెండింగ్ లో ఉన్న పనులకు గాను నిధులు కేటాయించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి సోమవారం పలు వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అంతేకాకుండా రైతుల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వల్ల మిగిలి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలని పలు రైతుల నుండి వినతులు వస్తున్నాయని వాటిని పూర్తిస్థాయిలో మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు యశస్విని ఝాన్సీ రెడ్డిలు తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి పథకం, వరి ధాన్యానికి క్వింటాలకు 500 బోనస్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తుందని ప్రజలంతా నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధి కి కావలసిన నిధులను త్వరలో మంజూరీ చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఇబ్రహీంపట్నం మండల పరిధిలో రాయపోలు గ్రామంలో పరువు హత్య

## -సొంత అక్కను నరికి చంపిన తమ్ముడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు గ్రామంలో పరువు హత్య చోటుచేసుకుంది. సొంత అక్కను కిరాతకంగా నరికి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కొంగర మాసయ్య కూతురు నాగమణి 28 సంవత్సరాలు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తుంది. గత 15 రోజుల క్రితం నాగమణి ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. గ్రామంలో తమ పరువు పోయిందంటూ కక్ష పెంచుకున్న తమ్ముడు పరమేష్ అక్కను చంపాలని పక్క ప్లాన్ వేశాడు. రోజులాగే సోమవారం విధులకు పోయేందుకు స్కూటీ పై వెళ్తున్న నాగమణిని రాయపోల్, మన్నెగూడ సమీపంలో తమ్ముడు కారుతో బలంగా ఢీకొట్టాడు. స్కూటీపై కింద పడిపోయిన అక్కను దారుణంగా నరికి చంపి పరమేష్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు.

# సిపిఎం పార్టీ ఇబ్రహీంపట్నం మండల నూతన కార్యదర్శిగా సిహెచ్ బుగ్గ రాములు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: సిపిఎం పార్టీ ఇబ్రహీంపట్నం మండల నూతన కార్యదర్శిగా బుగ్గరాములు ఎన్నికయ్యారు. ఆదివారం బొంగులూరు గేట్ వద్ద కళ్లెం జంగారెడ్డి గార్డెన్ లో జరిగిన 9వ మండల మహాసభలో 15 మందితో నూతన మండల కార్యదర్శిగా సిహెచ్ బుగ్గరాలును ఎన్నుకున్నారు. కార్యదర్శివర్గం బుగ్గరాములు, జంగయ్య, జగన్, నరసింహ, గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కమిటీ సభ్యులుగా చెరుకూరి నరసింహ, లింగస్వామి, ఆనందు, ప్రభుదాస్, రమేష్, ఆనంద్, ఆనంగంటి నరసింహ, ఇందిరా, గుడేటి జంగయ్య, మల్లేష్ లను ఎన్నుకున్నారు .ఈఎన్నిక నిర్వహణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, పగడాల యాదయ్య, మధుసూదన్ రెడ్డి, జగదీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ప్రభుత్వాలు మారినా హత్యలు, అత్యాచారాలు మాత్రం ఆగడంలేదు.

## బిఎస్.పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్

### మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం

ఈ తెలంగాణ రాష్ట్రానికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా కనీసం హెూం మంత్రి కూడా పెట్టలేని రేవంత్ రెడ్డి తెలంగాణ ను ఎలా కాపాడతానని,ఒకపక్క గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ తో మరణాలు, మరో పక్క హత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులకే రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏందో అర్థం చేసుకోండి.ఈ భారత దేశంలో మహిళలకే కాదు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. తక్షణమే హత్య చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి.చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

గురుకులాల్లో ఉన్న విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేసిన

## నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు.

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:గురుకులాల్లో ఉన్న విద్యార్థుల సమస్యలపై అధ్యాయం చేసిన వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ అన్నారు.బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ బీసీ సభ్యులు ఆంజనేయులు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ ఇతర నాయకుల పై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మున్సిపల్ అధ్యక్షులు మడపు శివ సాయి కిరణ్(%ాఖ=% ),మంచాల మండల్ అధ్యక్షులు ఆంబోతు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో డిసెంబర్ 7 నుచి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ "గురుకులాల బాట" కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రతి హాస్టలను సందర్శిస్తామని వారు తెలిపారు. గురుకులాలు ,ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను గుర్తించి, బీఆర్ఎస్వీ సిద్ధం చేసే నివేదికను అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ లేవనెత్తుతుంది. కాంగ్రెస్ వచ్చిన సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు.రాష్టం లో గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారు.రాష్ట్రంలో మరియు నియోజకవర్గం లో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. గురుకుల విద్యార్థులు రోడ్ ఎక్కుతున్నారు.ఒకే జిల్లాలో మూడు సార్లు గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారు.రాష్ట్రము లో 28 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో డిసెంబర్ 7నుచ్చి గురుకులాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇస్తామన్నారు. గురుకుల బాట పిలుపుతో కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టింది.సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై అవగాహన లేదు.పోలీస్ యూనిఫార్మ్ పక్కన పెట్టి గురుకులాల సెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశాన %=ా% ప్రవీణ్ కుమార్ కుమార్ పయిన అక్రమ కేసు పెట్టాలని సిగ్గుచేటు.గురుకులాలపై రేవంత్ రెడ్డికి, మంత్రులకు,%మీూా% ల కు శ్రద్ధ లేదు.ఆరు నెలల నుండి విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు లేవు.ఫుడ్ పాయిజన్ గురించి కనీస అవగాహన మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారు.రేవంత్ రెడ్డి విద్యా శాఖను , సంక్షేమ శాఖను తన వద్ద పెట్టుకుని నిర్వీర్యం చేస్తున్నారు.గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు.రాష్ట్రంలో 934 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు.డిసెంబర్ మొదటి వారం లో నియోజకవర్గం లో బీఆర్ఎస్వీ గురుకులాల బాట కార్యక్రమం చేస్తుంది.స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే గెలిచి సంవత్సరం అవుతున్న ఒక హాస్టల్ కూడా సందర్శించలేదు. సొంత మండలంలో బాటసింగారం హాస్టల్ విద్యార్థులు సరిగా అన్నం తో పాటు వసతులు లేవు అని రోడ్డెక్కిన కూడా హాస్టల్ విద్యార్థులను పలకరించలేదు ఈ కార్యక్రమంలో. నియోజకవర్గం టిఆర్ఎస్వి నాయకులు ఏర్పుల అశోక్ కుమార్,అమంచ రంజిత్,రవి గౌడ్ దేరంగుల భాను,ధర్మ నాయక్,అరుణ్,జి మణి కంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) డిమాండ్



మన సాక్షి గొంతుక నవంబర్ 2(గంగారం )కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడిసిన పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో అనేక గ్రామాలలోని రైతుల వరి ధాన్యం తడిసి పాడైందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుకు ధైర్యాన్ని ఇచ్చే విధంగా తడిసిన పంటను కూడా కొనుగోలు కేంద్రాలే తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా దొడ్డు ధాన్యానికి కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు కావాల్సిన ఎరువులతో పాటు పురుగుమందులను కూడా ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేట్ వ్యాపారుల దోపిడి అరికట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఎలాంటి కోతలు విధించకుండా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు సోమనర్సయ్య, నవీన్, యాకయ్య, రైతులు మురళి, మల్లికార్జున్, అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు

## 6 గ్యారంటీలు అమలు చేయలేదు: చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



మన సాక్షి గొంతుక ప్రతినిధి శంకర్‌పల్లి:కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడా అమలు చేయలేదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కమిటీ (దిశ) సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లిలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్యారంటీలపేరుతో కాంగ్రెస్ ప్రజలనుమోసగిస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రజలే కాంగ్రెస్ కు ఘోరి కడతారని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేక పోయిందని మండిపడ్డారు. ఏడాది పాలనలో ఏం చేశారని విజయోత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. రైతుభరోసా, తులం బంగారం, రూ. 4 వేల పెన్షన్ ఏమయ్యాయని నిలదీశారు. మహిళలకు నెలకు రూ. 2,500 సాయం చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఇప్పటివరకు ఒక్కొరికి రూ.27,500 ప్రభుత్వం బాకీ పడిందని వివరించారు. హామీలను అమలుచేయకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని క్షమించరని హెచ్చరించారు. హామీల అమలుపై కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలని కోరారు.మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు ఇవ్వకుండా నగర వాసులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. కార్వాన్, యాకూత్ పుర నియోజకవర్గంలోని మైనార్టీలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయిస్తే, స్థానికంగా పట్టణంలో నివసించే నిరుపేద మైనార్టీలు ఇండ్లు లేకుండా ఏం కావాలని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, నాయకులు బయన్న, రాజ్ కుమార్, కిషన్ నాయక్, బాబు నాయక్ ఉన్నారు.

# యాచారం మండల మాదిగ ఎం ఈ ఎఫ్ నూతన అధ్యక్షులు జిల్లా జంగయ్య ఎన్నిక




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల మాదిగ ఉద్యోగుల(%వీజుఖీ%) నూతన అధ్యక్షుడిగా నల్లవెల్లి గ్రామానికి చెందిన జిల్లా జంగయ్య మాదిగను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు మస్కు యాదయ్య,యాచారం ఉపాధ్యక్షులు మూలి ఎలీష, నందివనపర్తి ప్రధాన కార్యదర్శి మస్కు జంగయ్య(లాజర్ )కార్యదర్శులు కనుక యాదయ్య మంథన్ గౌరెల్లి, కొమ్ము ఎల్లయ్య ,చౌదర్ పల్లిప్రధాన సలహాదారులుకాల సాయిలు రిటైర్డ్ ఎమ్మార్వో చౌదర్ పల్లి, డివిజన్ ఉపాధ్యక్షులు తోట్ల బాలరాజ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య నాయకులు బోసుపల్లి ప్రతాప్, నక్కరకంటి పరమేష్,గడ్డం యాదయ్య,సిద్దపురం శ్రీకాంత్,బోడముత్యాలు,మస్కుమహేష్,మస్కు నవీన్, పల్లెటి అనిల్ పాల్గొన్నారు.

# 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న పోలీసు అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడలోని కెఎల్ఎన్ ఉత్సవ్ ఫామ్ హౌస్ నందు 2002 బ్యాచ్ కి చెందిన మహిళా పోలీస్ ఆఫీసర్స్ 22 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భముగా బ్యాచ్ స్నేహితులందరూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పోలీస్ ఉద్యోగంలో బిజీగా ఉండే తాము ఒకే చోట అందరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 22 సంవత్సరాల క్రితం అనంతపూర్ ట్రైనింగ్ లో పరిచయాలు అప్పటి తీపి గుర్తులను గుర్తుచేసుకొని దినమంతా ఆనందంగా గడిపారు. అప్పట్లో పోలీస్ డ్యూటీలోకి అమ్మాయిలు రావాలంటే భయపడేవాళ్లు. ప్రస్తుతం చాలా మంది అమ్మాయిలు పోలీస్ ఉద్యోగంలో చేరటానికి ఆసక్తి చూపుతున్నారని గుర్తు చేశారు. చిన్న వయసులో పోలీస్ ప్రభుత్వ ఉద్యోగం రావడం ప్రజాసేవలో భాగస్వాములు అవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు. అటు పోలీసు ఉద్యోగంలో ఇటు ఫ్యామిలీలో తమ పాత్ర పోషిస్తూ 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని 23వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న స్నేహితులందరికీ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# అతివేగంగా బైక్ నడిపి ఓ వ్యక్తికి తీవ్రంగా గాయపరిచిన యువకుని పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: శంకర్‌పల్లి:గత నెల 28 తేదీన శంకర్‌పల్లిలో నివాసముంటున్న బెస్త సత్తయ్య(50) స్థానిక చౌరస్తా నుండి ఇంటికి వెళుతుండగా యువకుడు సత్తయ్యను బైక్ తో ఢీ కొట్టి పరారయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు సోమవారం విలేకరులతో తెలిపారు. తీవ్రంగా గాయపడిన సత్తయ్యను స్థానిక గాయత్రి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించామని చెప్పారు. కాగా సత్తయ్య తలకు తీవ్రమైన గాయం అయిందని, మెదడులో రక్తస్రావం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అతని భుజం కూడా విరిగిందని చెప్పారు. ఈ విషయం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు అన్నారు. వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. తాము చేపలు అమ్ముకొని జీవితం కొనసాగిస్తున్నామని సత్తయ్య భార్య తెలిపార్రు. కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

## -బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో
## -నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల పంపిణీ
## బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: 2024 డీఎస్సీ నూతనంగా ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రములో ని సాయి శరణం ఫంక్షన్ హాల్ లో ఆదివారం పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్కులు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సర్వీస్ పుస్తకం అనేది ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి ఉండే అధికారిక పుస్తకం. ఇది ఉద్యోగికి వ్యక్తిగతంగా సమాచారం, ఉద్యోగం సంబంధించిన ముఖ్యమైన సమాచారంతో సహా ఉద్యోగం సంబంధించిన నమోదులను కలిగి ఉంటుందని అన్నారు. పదోన్నతులు, పదవి విరమణలు, పరిపాలన విధానాలు, ఉద్యోగ సేవలను ధ్రువీకరించడానికి ఈ పుస్తకం అవసరం ఉంటుందని తెలిపారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ గుప్తా, కార్యదర్శి కృష్ణారెడ్డి, మాజీ కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు తిరుమలేష్ గౌడ్, కార్యదర్శి యాదగిరి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైన భీమారం జెడ్పీ.హెచ్. ఎస్ పాఠశాల విద్యార్థులు

## ....విద్యార్థులను అభినందించిన ఎంఈఓ మధుసూదన్ రెడ్డి



మన సాక్షి గొంతుక భీమారం ప్రతినిధి డిసెంబర్ 02: భీమారం జెడ్పీ.హెచ్. ఎస్ విద్యార్థులు పుప్పాల రచన మరియు చిలువేరి రుచిత లు ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోషియేషన్ జూనియర్స్ %ఖ% -19 క్రీడా పోటీల్లో , అలాగే నిజమాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు భీమారం జెడ్పీ.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ , వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ లు తెలిపారు .రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి అభినందించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహేబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్టేరు రాణీ, నవ్య లు అభినందించారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్. చెక్కపల్లి అరుణ-రఘు, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఏఎపి చైర్మన్ డిండిగల లావణ్య , మాజీ ఉపసర్పంచ్ బసవరాజుల రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నాంపల్లి లక్ష్మి-నర్సయ్య, గ్రామ పెద్దలు పాల్గొనివిద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో కూన గోవర్ధన్ కు సన్మానం



మన సాక్షి గొంతుక మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 02:మున్నూరు కాపు (రామ్ నగర్) సంఘం ఆద్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు .సోమవారం పట్టణంలోని క్లబ్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు లను పూలమాలలు ,శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా కూన గోవర్దన్మాట్లాడుతూ మున్నూరు కాపు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు మాసుల ప్రవీణ్, బొడ్ల రాజేష్, బెజ్జంకీ నవీన్, కృష్ణ బాబు, ఒడ్యటి వేణు గోపాల్, సంగు సంజీవ్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, చౌడరాపు సంజీవ్, అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు.